Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No.5] AMARAVATI, WEDNESDAY, 7th FEBRUARY, 2024.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 7th February, 2024.

## L. A. Bill No. 5 of 2024

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH ASSIGNED LANDS (PROHIBITION OF TRANSFERS) ACT, 1977.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy-Fifth Year of Republic of India as follows:-

Short title extent and commencement.

**1.** (1) This Act may be called the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Act, 2024.

(2) It extends to whole of the State of Andhra Pradesh.

(3) (i) Section 2 (i) of this Act shall be deemed to have come into force w.e.f 29th January,2019.

(ii) Section 2 (ii) of this Act shall be deemed to have come into force w.e.f. 17th September, 2021.

Amendment of section 3.

Act No.9 of 1977.

**2.** In the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Act, 1977, in section 3,-

(i) for sub-section(1) the following shall be substituted, namely,-

"(1) Where before or after the commencement of the Principal Act (Act 9 of 1977), any land has been assigned by the Government to a landless poor person or homeless poor person for purposes of cultivation or as a house site, the same shall be subject to a condition of non-alienability as prescribed under this Act as amended from time to time.

Provided that any alienation within the prescribed period of non-alienability would render the assignment and consequential conveyance if any, void."

(ii) After sub-section (1) as so amended, the following shall be inserted, namely,-

"(1A) Notwithstanding anything to the contrary contained in the Principal Act (Act 9 of 1977) as amended from time to time and in any other law for the time being in force including any terms and conditions of any grant/patta, by whatsoever name called, whether under Board Standing Orders or otherwise, the assignee/ beneficiary of a house site shall be entitled to freehold rights to the house sites 10 years after the date of assignment.

Provided that the assignee shall be entitled to such free hold rights only if he/ she constructs the house within the time frame prescribed under the grant/ patta unless extended otherwise.

(1B) At the time of assignment of house site or at any time thereafter, whether the assignment of house site is made prior to coming into force of Act 35 of 2021 or otherwise, the State shall execute a Conveyance Deed for the house site conveying the accrual of freehold rights in future (effective from the date of completion of 10 years from the date of assignment) subject to compliance of section 3 of the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Act, 1977.

**Explanation:**

(i) The statutory rules prescribing issuance of NOC in favour of assignees or their legal heirs shall not be applicable to instances

where conveyance deeds are executed in accordance with the provisions of this Act.

(ii) In all other cases, the procedure prescribed under the statutory rules shall be complied with."

Repeal and savings.

Ordinance No.1 of 2024.

**3.** (1) The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Ordinance, 2024, is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

In pursuance of the flagship programme "NAVARATNALU - PEDALANDARIKI ILLU," the Government of Andhra Pradesh distributed over 30.65 Lakhs house site pattas to eligible beneficiaries across rural and urban areas under saturation mode. This inclusive initiative, commenced in 2020, aims to provide housing for the homeless poor, without any discrimination based on caste, creed, or religion.

Over the course of this initiative, the Government sanctioned more than 22 Lakhs houses, allocating Rs 1.8 Lakhs per house for construction to each beneficiary. To further boost housing construction, an interest-free loan of Rs.35000/- has been extended to every beneficiary. Currently, the construction is progressing rapidly, with more than 8 Lakhs houses already completed.

The Government's objective is to create a valuable asset in the form of a house, which can subsequently be utilized for securing loans from banks and financial institutions. However, several impediments hinder the smooth realization of this goal, including the perpetual condition of non-alienability imposed under the 'D' form pattas, the procedure of obtaining NOC from the Revenue Department and APSHCL, and the necessity of registered documents for securing loans from financial institutions.

To overcome these impediments, the Principal Act, 1977 (Act 9 of 1977) was amended by the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment)Act, 2021 (Act No.35 of 2021) conferring alienable freehold rights to the original assignees and legal heirs of the original assignees and limiting the condition of inalienability to only ten years ( from the earlier time limit of twenty years) from the date of grant of assignment of house sites. Further, the original assignees and legal heirs were enabled to secure documents from the Tahsildar certifying the freehold rights on such completion of ten years from the date of assignment as prescribed under the statutory rules in G.O.Ms.No. 314, Revenue (Lands-I) Department, dated 11.11. 2021.

Nevertheless, the unavailability of registered documents and the cumbersome procedure involving awaiting the completion of ten years from the date of assignment has been a hindrance upon the assignees to secure a valuable asset with due documentation at the initial stage of assignment itself. The present amendment proposes conveyance of right to freehold the property in future, after completion of ten years from the date of assignment.

In light of the persistent challenges faced in this regard, the Government is committed to reviewing and streamlining the processes to ensure the effective implementation of the program and the realization of its noble objectives. In order to achieve the objective of the Government to transfer house site lands to constitute a realizable asset of value in the hands of the assignees right from the date of grant of such house site pattas, the Government resolved to amend the Principal Act further to enable issuance of conveyance deeds indicating the entitlement of the beneficiaries to such free hold rights over the said property. This would reassure the citizens, mostly the women in whose names the house sites are granted, about their entitlement to full freehold rights over the property subject to compliance with condition of nonalienability for a period of ten years from the date of assignment. This would also disincentivize any possibility of unregistered transfers of the house-site pattas within the period of ten years from the date of assignment. Since such property rights are invaluable holding in the hands of the assignees, and the houses are being constructed at rapid pace, there is immediate action necessitated in the subject matter which cannot suffer any further delay. The possession of a formal conveyance deed from the State in regard to the property rights is a matter of urgent requirement for the assignees to feel secure about the houses which are already at various stages of construction with lakhs of assignees having already constructed and occupied the same.

Sections 2 (i) and (ii) of this Act are proposed to be given retrospective effect i.e., with effect from the date of commencement of the Act 11 of 2019 (29.01.2019) and Act 35 of 2021 (17.09.2021)

respectively so as to incorporate the consequential provisions necessitated pursuant to such Amendments.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Act, 2024.

As the Legislature of the State of Andhra Pradesh is not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Ordinance, 2024 (A.P. Ordinance No. 1 of 2024) was promulgated by the Governor on 26th January, 2024, which was published in Andhra Pradesh Gazette dated 26th January, 2024.

The bill seeks to replace the said ordinance and to give effect to the above decision.

**DHARMANA PRASADA RAO**
Minister for Revenue, Registrations & Stamps

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 2 of the Bill authorize the Government to issue notifications in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

All such notifications issued, which are intended to cover the matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**DHARMANA PRASADA RAO**
Minister for Revenue, Registrations & Stamps

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2024, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**DHARMANA PRASADA RAO**
Minister for Revenue, Registrations & Stamps

**Dr. P.P.K. RAMACHARYULU,**
Secretary General to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2024, ఫిబ్రవరి నెల, 7వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2024లోని 5వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఐదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) చట్టము, 2024 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికీ వర్తించును.

(3) (i) ఈ చట్టములోని 2(i) పరిచ్ఛేదము, 2019 జనవరి 29 నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించవలెను.

(ii) ఈ చట్టములోని 2(ii) పరిచ్ఛేదము, 2021 సెప్టెంబరు 17 నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించవలెను

2. ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977లోని 3వ పరిచ్ఛేదములో,- 3వ పరిచ్ఛేదమునకు సవరణ. 1977లోని 9వ చట్టము.

(i) ఉప-పరిచ్ఛేదము (1)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(1) ప్రధాన చట్టము (1977లోని 9వ చట్టము) ప్రారంభమునకు ముందుగాని లేదా తరువాతగాని, వ్యవసాయం నిమిత్తము లేదా ఇంటి స్థలముగా భూమిలేని పేద వ్యక్తికి లేదా ఇల్లులేని పేద వ్యక్తికి ఏదేని భూమి ప్రభుత్వముచే అసైన్ చేయబడినపుడు, అది ఆయా సమయములలో సవరించబడినట్లుగా ఈ చట్టము క్రింద విహితపరచబడినట్లు అన్యాక్రాంత రహితముగా ఉండదగునట్టి షరతుకు లోబడి ఉండవలెను.

అయితే, అన్యాక్రాంత రహితముగా ఉండదగునట్టి విహిత కాలావధిలోగా జరిగిన ఏదేని అన్యాక్రాంతము, అసైన్‌మెంటు మరియు పర్యవసాన అన్యాక్రాంత పత్రము ఏదేని ఉన్నచో దానిని చెల్లనిదిగా చేస్తుంది.".

(ii) అట్లు సవరించబడిన ఉప-పరిచ్ఛేదము (1) తరువాత ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"(1ఏ) ఏదేని గ్రాంటు/పట్టాలో అది ఏ పేరుతో పిలువబడినప్పటికీ, బోర్డు స్థాయి ఉత్తరువుల క్రింద అయినా లేదా ఇతర విధముగానైనా, ఏవేని నిబంధనలు మరియు షరతులతో సహా, ఆయా సమయములలో సవరించబడినట్లుగా ప్రధాన చట్టము (1977లోని 9వ చట్టము)లో మరియు ప్రస్తుతము అమలులోనున్న ఏదేని ఇతర శాసనములో అందుకు విరుద్ధముగా ఏమి ఉన్నప్పటికీ, ఇంటి స్థలం యొక్క అసైనీ/లబ్ధిదారు, అసైన్‌మెంటు తేదీ తరువాత 10 సంవత్సరముల వరకు ఇంటి స్థలములకు ఉచిత కమతం హక్కులకు అర్హత కలిగియుండురు:

అయితే, అసైనీ, ఇతర విధముగా పొడిగించబడిననే తప్ప, గ్రాంటు/పట్టా క్రింద విహితపరచిన నిర్దిష్ట సమయములో అతను/ఆమె ఇంటిని నిర్మించిన యెడల మాత్రమే అట్టి ఉచిత కమతం హక్కులకు అర్హులైయుందురు.

(1బీ) ఇంటి స్థలం అసైన్‌మెంటు సమయములో లేదా అటుపిమ్మట ఎప్పుడైనా, 2021లోని 35వ చట్టము, అమలులోనికి వచ్చుటకు పూర్వము లేదా ఇతర విధముగానైనా ఇంటి స్థలము అసైన్‌మెంటు చేయబడిననూ, లేకున్ననూ రాష్ట్ర ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977లోని 3వ పరిచ్ఛేదము పాటింపునకు లోబడి భవిష్యత్తులో (అసైన్‌మెంటు తేదీ నుండి 10 సంవత్సరములు పూర్తయిన తేదీ నుండి అమలు) ఉచిత కమతం హక్కుల ప్రాప్తిని అందజేయుచూ ఇంటి స్థలం కొరకు అన్యాక్రాంత దస్తావేజును వ్రాసి ఈయవలెను.

**విశదీకరణ:**

(i) అసైనీలు లేదా వారి చట్టబద్ధ వారసుల పేరున ఎన్‌ఓసి జారీని విహితపరచుచున్న శాసనిక నియమములు. ఈ చట్టములోని నిబంధనల ననుసరించి అన్యాక్రాంత దస్తావేజులను వ్రాసి ఇచ్చిన సందర్భములలో వర్తించవు.

(ii) ఇతర అన్ని సందర్భములలో, శాసనిక నియమముల క్రింద విహితపరచిన కార్యవిధానమును పాటించవలెను.".

రద్దు మరియు మినహాయింపులు. 2024లోని 1వ అధ్యాదేశము.

3. (1) ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) అధ్యాదేశము, 2024 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

పతాక కార్యక్రమమైన "నవరత్నాలు - పేదలందరికి ఇల్లు"ను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, సంతృప్త విధానము క్రింద గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని అర్హులైన లబ్ధిదారులకు 30.65 లక్షలకుపైబడి ఇంటి స్థల పట్టాలను పంపిణీ చేసింది. 2020లో ప్రారంభించబడిన ఈ సమ్మిళిత కార్యక్రమము, కులము, సంప్రదాయ లేదా మతము ఆధారముగా ఏదేని వివక్ష లేకుండా ఇల్లులేని పేదలకు గృహ వసతిని కల్పించుటకు ఉద్దేశిస్తున్నది.

ఈ చర్యాక్రమములో ప్రభుత్వము, ఒక్కొక్క లబ్ధిదారుకు ఇంటి నిర్మాణం నిమిత్తము రూ. 1.8 లక్షలను కేటాయిస్తూ 22 లక్షలకుపైగా ఇళ్ళను మంజూరు చేసింది. గృహ నిర్మాణానికి మరింత ఊతం ఇవ్వడానికి గాను ప్రతియొక లబ్ధిదారునికి రూ. 35,000/-ల వడ్డీలేని రుణాన్ని అందజేసినది. ప్రస్తుతము నిర్మాణం వేగముగా ముందుకు సాగుతున్నది. ఇప్పటికీ 8 లక్షలకు పైబడి ఇళ్ళను పూర్తి చేయడం జరిగినది.

గృహ రూపములో ఒక విలువైన ఆస్తిని సృష్టించుట ప్రభుత్వ ఉద్దేశముగా ఉన్నది. దరిమిలా అట్టి ఆస్తిని, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల నుండి రుణములను పొందుటకు ఉపయోగించుకొనవచ్చును. అయితే, 'డీ'ఫామ్ పట్టాల క్రింద విధించిన అన్యాక్రాంత రహితముగా ఉండదగునట్టి శాశ్వత షరతు, రెవెన్యూ శాఖ మరియు ఏపిఎస్‌హెచ్‌సిఎల్ నుండి ఎన్‌ఓసిను పొందు ప్రక్రియ మరియు ఆర్థిక సంస్థల నుండి రుణములను పొందుటకు రిజిస్టరు చేయబడిన దస్తావేజుల ఆవశ్యకతతో సహా ఈ లక్ష్యమును సులువుగా సాధించుటలో అనేక అవరోధాలు ఏర్పడుతున్నవి.

ఈ అడ్డంకులను అధిగమించడానికిగాను, అన్యాక్రాంతం చేయదగు ఉచిత కమతం హక్కులను అసలు అసైనీలకు మరియు అసలు అసైనీల చట్టబద్ధ వారసులకు ఇస్తూ మరియు అన్యాక్రాంతమునకు తగదు అను షరతును ఇళ్ళ స్థలముల అసైన్‌మెంటు గ్రాంటు తేదీ నుండి పది సంవత్సరములకే తగ్గిస్తూ (ఇదివరకటి ఇరవై సంవత్సరముల కాలపరిమితి నుండి) ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) చట్టము, 2021 (2021లోని 35వ చట్టము) ద్వారా ప్రధాన చట్టము, 1977 (1977లోని 9వ చట్టము)ను సవరించుట జరిగినది. తదుపరి, 11-11-2021వ తేదీగల రెవెన్యూ (భూములు-1) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.314లోని శాసనిక నియమముల క్రింద విహితపరచినట్లుగా అసైన్‌మెంటు తేదీ నుండి అట్టి పది సంవత్సరములు పూర్తయిన మీదట ఉచిత కమతం హక్కులను ధ్రువీకరిస్తూ తహశీల్దారు నుండి దస్తావేజులను పొందుటకు అసలు అసైనీలకు మరియు చట్టబద్ధ వారసులకు వీలుకల్పించడమైనది.

రిజిస్టరు చేయబడిన దస్తావేజులు లభ్యముగా లేకపోవుట మరియు అసైన్‌మెంటు తేదీ నుండి పది సంవత్సరములు పూర్తి అయ్యేవరకు వేచియుండుటతో కూడిన ఇబ్బందికర పరిస్థితి, అసైన్‌మెంటు ప్రారంభ దశలోనే తగినట్లు దస్తావేజులను సమకూర్చుటతో ఒక విలువైన ఆస్తిని పొందుటకై అసైనీలకు ఆటంకముగా ఉంటున్నది. అసైన్‌మెంటు తేదీ నుండి పది సంవత్సరములు పూర్తయిన తరువాత ఆస్తి ఉచిత కమతం హక్కును అన్యాక్రాంతము చేయుటకు ప్రస్తుత సవరణ ప్రతిపాదిస్తున్నది.

ఈ విషయములో ఎదురైన సవాళ్ళ దృష్ట్యా, ప్రభుత్వము, ఈ కార్యక్రమము సమర్ధవంతముగా అమలు జరిగేటట్లు చూచుటకు మరియు దాని ఉన్నత ఉద్దేశములను సాధించుటకు గాను ఈ ప్రక్రియలను పునరీక్షించుటకు మరియు క్రమబద్ధము చేయుటకు కట్టుబడి ఉన్నది. అట్టి ఇళ్ళ స్థల పట్టాలను గ్రాంటు చేసిన తేదీ నుండి అసైనీల చేతిలో నగదుగా మార్చదగు ఆస్తి విలువను ఏర్పాటు చేయుటకై ఇండ్ల స్థల భూములను అంతరణ చేయుటకైన ప్రభుత్వ ఉద్దేశమును సాధించుటకుగాను, సదరు ఆస్తిపై అట్టి ఉచిత కమతం హక్కులకు లబ్ధిదారుల అర్హతను తెలియజేస్తూ అన్యాక్రాంత పత్రములను జారీచేయుటకు వీలు కల్పించుటకై ప్రధాన చట్టమును ఇంకనూ సవరించుటకు ప్రభుత్వము తీర్మానించినది. అసైన్‌మెంటు తేదీ నుండి పది సంవత్సరముల కాలావధికి అన్యాక్రాంత రహితముగా ఉండదగు షరతు పాటింపుకు లోబడి ఆస్తిపై పూర్తి ఉచిత కమతం హక్కులకు తమ అర్హత గురించి పౌరులకు, అత్యధికముగా ఇళ్ళ స్థలములు గ్రాంటు చేయబడిన మహిళలకు ఇది గట్టి హామీనిస్తుంది. అసైన్‌మెంటు తేదీ నుండి పది సంవత్సరముల కాలావధిలోగా ఇళ్ళ స్థల పట్టాల యొక్క రిజిస్టరు చేయబడని అంతరణల సాధ్యాన్ని దేనినైనా కూడా ఇది నీరుగార్చుతుంది. అసైనీల వద్ద ఉన్న ఆస్తి అమూల్యమైనందున మరియు వేగగతిన ఇళ్ళ నిర్మాణము జరుగుతున్నందున ఈ విషయాంశములో సత్వర చర్యను తీసుకొనవలసిన అవసరమేర్పడినది. ఇక ఎంత మాత్రమూ జాప్యం చేయుటకు వీలులేదు. ఆస్తి హక్కులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వము నుండి లాంఛన ప్రాయంగా అన్యాక్రాంత దస్తావేజును కలిగియుండుట, ఇప్పటికే నిర్మాణము జరిగి వాటిలో లక్షల కొలది అసైనీలు నివాసం ఉంటూ ఇప్పటికే నిర్మాణం వివిధ దశలలో ఉన్న ఇళ్ళ గురించి భద్రతా భావమును కలిగియుండుటకై అసైనీల కొరకు అత్యంత ఆవశ్యకమైన విషయముగా ఉన్నది.

అట్టి సవరణల ననుసరించి అవసరమైన పర్యవసాన నిబంధనలను పొందుపరచడానికి గాను ఈ చట్టములోని 2(i) మరియు (ii) పరిచ్ఛేదములకు పూర్వ వర్తింపు అమలును, అంటే వరుసగా 2019లోని 11వ చట్టము (29-01-2019) మరియు 2021లోని 35వ చట్టము (17-09-2021) ప్రారంభపు తేదీ నుండి ఇచ్చుటకు ప్రతిపాదించడమైనది.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) చట్టము, 2024ను సవరించవలెనని నిర్ణయించడమైనది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున 26, జనవరి 2024వ తేదీన గవర్నరుచే జారీ చేయబడిన ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) అధ్యాదేశము, 2024 (2024లోని 1వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము) 26 జనవరి, 2024వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించబడినది.

ఈ బిల్లు పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు
మరియు స్టాంపుల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 2లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవి. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

**ధర్మాన ప్రసాదరావు**
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు
మరియు స్టాంపుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) బిల్లు, 2024ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు
మరియు స్టాంపుల శాఖ మంత్రి.

**డా. పి.పి.కె. రామాచార్యులు,**
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.